# సబ్బుబిళ్ల

*Kameswari Bhammidipati*

This page uses Unicode. If your computer does not display Telugu script, please read and enjoy the pdf version. If you would like to set your computer up to display Telugu Unicode, please see help here

పలు రకాల సుగంధ
పరిమళాలు
పొదువుకుని
వివిధ వర్ణాలకాగితపు

వలువల వొద్దికగ
బదిగుండు సబ్బుబిళ్లా

ముద్దు గుమ్మల
పాలిట ముచ్చటైనవరం

సొగసుకత్తెల
సోకుపెంచు
సినీతారల
సౌందర్యరహస్య
సాధనం

మలినహారిణి
మరులకారణి
మృదు చర్మప్రదాయిని

పెద్దా, చినా
ముసలీ, యువతా
మగా ఆడా
ఏవయసువారికైన
ఏకాలమైన
ఏచోటనైన
అత్యవసర
మీ ఇంధనం
బదలిన దేహాల
అడుసును కడిగి

సునిశత నురుగుల
సేదదీర్చు

చిరు చిరు చెమటల
చికాకు పరచువేళ
వెచ్చని నీటినిజేరి

మెల్లమెల్లగ
హాయినిగొల్పు
నునుపైన నీట్లైన సబ్బు

నేలపై పడినా
కాలు దానిపై పడినా

సర్రున జార్చి
స్వర్గమే చూపించు సబ్బుబిళ్ల

Post your comments on this article